# గోవిందు

## వి.వి.బి.రామారావు


మాస్టారికి వచ్చిన అనుమానం ముందే వచ్చి ఉన్నా బాగుండేది. తీరా పని అప్ప చెప్పడం- తన వస్తువులు అతను పట్టుకుని వెళ్ళిపోవడం జరిగిన తరువాత చటుక్కున వచ్చింది సందేహం.

వెనక్కి తిరిగి చూసుకుంటే అంత తెలివి తక్కువగా ఎందుకు తొందరపడ్డానా అని మనసులో నే చిరాకుపడ్డారు.

'పని ఉంది' అని ఆయన నోట వెంట వచ్చిందో లేదో "వస్తున్నా సార్!" అంటూ పక్కనే ఉన్న సైకిల్ షాపులో మంచి సైకిలు ఒకటి తీసుకొని బయలుదేరి వచ్చాడు ఆ కుర్రాడు.

"ఏం చదువుకున్నావ్?"

"చదువుకోలేదు బాబూ! మా నాన్న మా అమ్మ నన్ను చిన్నప్పటి నుంచి ఈ పనిలో పెట్టేశారు."




"అరెరె అదేమిటోయ్ ఇంత చిన్న వాడివి. సొంతం నీకు పద్నెనిమిదేళ్ళు లేని నీవు చదువుకోకపోతే ఎలా? నీ వృత్తి నువ్వు చేసుకో వచ్చునుకో- కాని కుర్చీకి ఇంత చొప్పున ఇన్ని కుర్చీలకి అని కొటేషన్ ఇవ్వాలన్నా-రసీదు ఇవ్వాలన్నా రాయడం చదవడం రావాలి కదా!"

మేష్టారిలో ఒక రకమైన ఉద్వేగం వచ్చింది.

ఎంతయినా ముప్పై ఏళ్ళ సర్వీసు కదా-

"అయినా ఏం పోయిందిలే... వాడవాడనా వయోజన విద్యా కేంద్రాలు పెడుతున్నారు. అందులో చేరు. కొద్ది నెలల్లో తెలుగు రాయడం చదవడం నేర్చుకోగలవు. ముఖమూ, మాటా తేటగా కనబడుతోంది. చదువు చాలా ముఖ్యం..."

"బాబూ ఎన్ని కుర్చీలండీ?"

"ఇవిగో ఇవి రెండు మేద మీద ఇంకొకటి ఉంది. వైరు మంచిది వెయ్యాలి సుమా-. నీ పనితనం బాగుంటే మరి నాలుగు బేరాలు నీకు ఒప్ప చెపుతాను. ఇంతకీ ఏం ఇమ్మంటావ్!"

"డెబ్బై ఐదిచ్చెయ్యండి".

"ఎక్కువయ్యా..."

"ఎక్కువ కాదు బాబూ సరిగ్గానే అడుగుతున్నాను. పనితనం మీరే చూద్దురుగాని..."

"ఇరవై చొప్పున తీసుకో.. మూడింటికీ అరవై ఇస్తా..."

"మరి రిక్షా ఖర్చులు అవీ...,"

"మరేం అనకు... అవన్నీ దృష్టిలో పెట్టుకునే నేనూ చెప్పాను."

"బాబూ చిన్న తాడు ముక్క ఉందా..."

బహు నేర్పుగా కుర్చీలు సైకిలుకి కట్టేసి నిమిషంలో మాయమైపోయాడు.

# కథ కాని కథ

అం దరిలాగే
పబ్లిక్ బస్‌లో
ఆయన రోజూ
వచ్చేవారు
చీటికి మాటికి
స్టూడియోలల్లో
సినిమా పాత్రకు
తిరిగేవారు
ఊళ్ళోవాళ్ళకు
వుబుసుపోక కని
వుపన్యాసాలు
దంచేవారు
దానికి దీనికి
దేనికోదానికి
దానాలిమ్మని
అడిగేవారు
ఖద్దరు తొడిగిన
ప్రతిఆసామికి
ముద్దుగ సలాము
కొట్టేవారు
ఉద్యోగ రీత్యా
నేనా ఊరికి
ఉద్వాసమిచ్చా
పదేళ్ళపాటు
ఆదివారమని
తాపీగా మన
"ఆంధ్రపత్రిక"ను
తిరగేస్తున్నా
ఎలక్షన్లలో
గెలిచి మంత్రిగా
సెలెక్టైనది
ఆ ఘనుడేనట!
కాకినాడలో
కల్లు దుకాణం
నూజివీడులో
నూనెఫ్యాక్టరీ
భీమవరంలో
బీదల సత్రం
చింతపల్లిలో
సినిమాహాలూ.....
అంతంలేదా
"లిఫ్టు"కు నేస్తం!
అన్నీ అన్నీ
ఆయనవేనట!
ప్రజాసేవకై
దేశంకోసం
"మంత్రి"గ
ఆమంత్రణ పాలిస్తూ
శీఘ్రం "తానే
హీరోగా ఒక
సినిమా తీస్తా" నని
చెప్పారట!
ఊరి పెద్దలా
మెర్సిడీస్‌లో
ఊరేగించిన
ఫొటో పడింది!

ఏల్చూరి విజయరాఘవరావు.

పడక కుర్చీలో కూచుని ఆలోచిస్తున్నారు మాస్టారు. తను అసలు కొన్నదే మూడు కుర్చీలు యాభైకి. చాలా రోజులు క్రిందట అనుకోండి. మరి ఇప్పుడు వాటికి వైరు వెయ్యడానికి అరవయ్యే!

ఎందుకో మెరుపులా ఆలోచన వచ్చింది.

తన దగ్గరికి ఇంటికి తీసుకొచ్చిన అతను కూడా చిన్నవాడే. మూడూ యాభైకిచ్చేస్తానన్నాడు. ఫ్రేములు చక్కగా ఎయింట్ చేసి చిక్కగా ప్లాస్టిక్ వైర్‌తో నేసిన మూడు కుర్చీలూ, సెట్‌గా ముచ్చటగా కనిపించాయి.

కొంప తీసి ఈ కుర్రాడు మూడింటినీ తీసుకుని ఉడాయించడు కదా... ఇంకా నయం కనీసం ఆ కుర్రాడి పేరయినా అడిగి తెలుసుకున్నాడు గోవిందట... మంచి పేరే... కుర్రాడూ నీట్‌గానే ఉన్నాడు. చదువుకున్న వాడిలాగే కనిపించాడు. అబద్ధం ఆడాడా? అందుకే ఇలా అనుమానం హెచ్చయిపోతోంది. మోసగింపబడతానేమోనన్న భయం.

"రోజుకి ఎన్ని కుర్చీలు అల్లుతావ్?"

"సరదా మీద అయిదయినా చేసేస్తా బాబూ."

"ఒక్కొక్క రోజు ఒక్కటీ చెయ్యాలని ఉండదు."

## గోవిందు

"మరి ఎప్పుడు తెచ్చేస్తావ్.. నేను రాలేను సుమా... కుర్చీలు ఇంట్లో ఇచ్చేసి డబ్బు తీసుకు వెళ్ళు."

"ఇవాళ సోమవారం కదండీ... లక్ష్మివారం సాయంకాలం ఇస్తా. ప్రస్తుతం పని కొంత రద్దీగా ఉంది. లేకపోతే రేపే ఇచ్చేద్దుననుకోండి."

–మంగళవారం నాడు మాస్టారికి గుండెలో గుబులు మొదలయ్యింది.

ఒక వేళ ఇప్పుడు మళ్ళీ ఆ కొట్టు దగ్గరకు వెళ్ళినా అది మూసి ఉంటుంది శెలవు దినం కాబట్టి. ఇంతకీ ఆ కుర్రాడు ఒక్కడే ఉన్నాడు. తీరా వాడికీ ఆ కొట్టువాడికీ సంబంధం లేకపోతే... ఈ కుర్రాడు ఇంటికి పట్టుకుపోయి నేసి వీధులంట అమ్మేస్తే తను కొన్నాళ్ళ క్రిందట కొన్నట్టే మరెవరో కొనేసుకుంటారు.

ఎందుకైనా మంచిది పోలీసు వాళ్ళ చెవిని వేస్తే? వాడు దొంగే అయితే ఈసరికి కుర్చీలు అల్లటం వాటిని వీధులంట తిప్పి అమ్మేయటం జరిగిపోయే ఉంటుంది. పోలీసులకి చెప్పే ముందు వాడు నిజంగా దొంగేనా అన్నది ఖరారు చేసుకోవడం న్యాయమనిపించింది. పోలీసులు మాత్రం ఏం చేస్తారు? ఎవరో కొనేస్తే వాట్ని పట్టుకోగలరా?

లక్షలు లక్షలు పనాయబ్ అయిపోతే దిక్కు లేదు- బొక్కి కుర్చీల గోడు ఎవడు పట్టించుకుంటాడు!

బుధవారం సాయంకాలం వరకూ కుర్చీలూ, గోవిందూ మనసులో మెదులుతూనే ఉన్నా మాస్టారికి తీరిక కుదరలేదు వెళ్ళి కనుక్కోవడానికి.

ఈమారు జాగ్రత్తగా పరిశీలనా దృష్టితో చూడాలనుకుని బయలుదేరారు.

వీధి ముందు ఏదో ఒక రాటకి మేదరి వీధి అని ఒక బోర్డు ఉంది.

వీధి ముందునే రోడ్డు మీద ఒక తాటి రేకు చాప ఒక తక్కెడా గుళ్ళూ...

చాప చుట్టూ మనుషులు. చాప మీద ఈగలూ. ఈగల క్రింద ఏదో పెద్ద పెద్ద మాంసం ముక్కలూ. గొడ్డు మాంసం కాబోలు.

వెధవది అక్కడికి వెళ్ళినపుడు అవేమి తనకంట ఎందుకు పడలేదో-

మాస్టారి వంక చాప చుట్టూ గుమి గూడిన మనుష్యులు వింతగా చూస్తున్నారు.

మాస్టారికి కడుపులో ఏదో వికారం పెడుతున్నట్టనిపించింది.

ఎవరినని అడగాలి?

మాకేం తెలీదంటే ఏం చెయ్యాలి? వెధవ బొక్కి కుర్చీల కోసం ఇంత ఆత్రం పడుతున్నాడేమిటీ వెర్రి మొహం గానీ అని వాళ్ళనుకుంటే?

"ఏమిటి బాబూ ఇలా వచ్చేరు... అర్జంటుగా బ్యాంకు కుర్చీల పని ఒప్పుకోవలసి వచ్చింది- తమ పని కొంచెం ఆలస్యమైంది. ఇదిగో ఒకటి పూర్తి చేశా... రేపు సాయంకాలానికి తమ ఇంటికి అప్ప చెప్పేస్తా... శ్రమ తీసుకుని వచ్చారు.."

"అబ్బే లేదయ్యా ఎలా చేస్తున్నావో చూడాలనిపించింది. ఇటు వైపు ఎటూ వచ్చేను కదాని... తొందర లేదని ముందే చెప్పాగా. కొంత టైము తీసుకున్నా చేసిన పని గట్టిగా చెయ్యి... వస్తాను.'

చదువుకుని తల చెడగొట్టుకున్నది తను. తను తనలాంటి చదువుకున్న వాళ్ళు-

చదువుకోకపోయినా మనుష్యులని మనుష్యులుగా చూడడం చదువుకున్న వారిని గౌరవించడం తెలిసింది వాళ్ళకే. వాళ్ళ వల్లే దేశంలో మంచి- విలువలూ ఈ మాత్రంగా ఉన్నాయి.

అప్పుడు జ్ఞాపకం వచ్చింది.

తను లోపలికి రమ్మని నాలుగుసార్లు అంటే గాని మెట్ల దగ్గరే ఆగిపోయిన గోవిందు అరుగు మీదకి రావడానికే ఏదో ఆలోచిస్తూ తన వంక భయం భయంగా చూస్తున్నట్టు. చదువుకున్న వాళ్ళ దగ్గర భయపడుతూ, నిజాయితీనీ, విలువలనీ, మంచినీ నిలబెడుతున్న వాళ్ళు ముమ్మాటికీ గోవిందు లాంటి వాళ్ళే- చదువుకోని వాళ్ళే-

మేస్టారి మొహం ఎర్రగా అయి మంట పుడుతున్నట్టనిపించింది. □